# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 05 | సంచిక : 026
పేజీలు : 08 | వెల: రూ.5/-

శుక్రవారం
జనవరి 02, 2026

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


## మర్యాదపూర్వకంగా కలిసిన 'నిమ్మల'



ప్రముఖ సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్ శుక్రవారం వరంగల్ వాయిస్ ఈవేనింగ్ దిన పత్రిక ఎడిటర్ గడ్డం కేశవమూర్తిని హనుమకొండాలోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తాను చేస్తున్న కార్యక్రమాలను ప్రత్యక్షంగా వేలాది ప్రజల చెంతకు చేర్చేందుకు సహకరిస్తున్న వరంగల్ వాయిస్ యాజమాన్యానికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.
–వరంగల్ వాయిస్, హనుమకొండ

# సిమ్లాను తలపించిన ఓరుగల్లు



- ఉమ్మడి జిల్లాను కప్పేసిన మంచు దుప్పటి
- 10 గంటల వరకూ కనిపించని సూర్యుడు
- పక్కనున్న వారు సైతం కనిపించని వైనం
- ఇబ్బందులు పడిన వాహనదారులు
- హెడ్ లైట్ల వెలుతురులో ప్రయాణం
- ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదించిన ప్రకృతి ప్రేమికులు



ఇది ఢిల్లీ కాదు.. సిమ్లా అంతకన్నా కాదు.. అయినప్పటికీ శుక్రవారం తెల్లవారుజామున ఓరుగల్లులో అలాంటి వాతావరణం కనిపించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాను దట్టమైన పొగమంచు కమ్మేసింది. పక్కనున్న వారు సైతం కనిపించనంతగా పొగమంచు నిండుకుంది. ఉదయం 10 గంటలైనా సూర్యుడు మంచు దుప్పటి చాటునే ఉన్నాడు. దీంతో ప్రధాన రహదారి కనిపించకపోవడంతో గంటల పాటు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. హెడ్ లైట్ల వెలుతురులో ప్రయాణించాల్సి వచ్చింది. భూతల స్వర్గమైన కశ్మీర్‌ను తలపించిన ఈ శ్వేత వర్ణ దృశ్యం ప్రకృతి ప్రేమికులకు కనువిందు చేసింది. అయితే ఇప్పటికే ఉత్తరాది రాష్ట్రాలను గజ గజా వణికిస్తున్న చలి క్రమేణా చారిత్రక ఓరుగల్లుకు తాకింది. ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. రాబోయే నాలుగు రోజులు ఇదే పరిస్థితి ఉంటుందని అధికారవర్గాలు వెల్లడించాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. – వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు2లో..



2లో..

## మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ


- డీజీపీ ఎదుట లొంగిపోయిన అగ్రనేత బర్సే దేవా

## జాతరను విజయవంతం చేయాలి

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి
- మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి

8లో..





## పాత నేరస్తులపై నిఘా పెట్టండి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్
- క్రైం పోలీస్ స్టేషన్ తనిఖీ